జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం 10, మార్చి, 2026 11 పేజీలు

# మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..




కరీంనగర్ బ్యూరో, మార్చి 9( ప్రజాజ్యోతి ) : ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఉందని, గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

2లో



2లో

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

: కలెక్టర్ కోయ శ్రీహర్ష

కాల్వ శ్రీరాంపూర్, మార్చి 9 (ప్రజాజ్యోతి): పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పర్యటించిన ఆయన తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ అనుసూచిత కులాల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి నూతన కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలో రెవెన్యూ శాఖ పరిధిలో ఉన్న పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



## మహిళలు అన్ని రంగాల్లో

# రాణించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్లప్రతినిధి మార్చి - 09( ప్రజాజ్యోతి ) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) ఆద్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి..

2లో

## మొదటి విడతగా లక్ష్మీ నగర్ అభివృద్ధికి

# రూ.1.50 కోట్లు మంజూరు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవ
- డీఎంఎఫ్టీ నుండి నిధులను మంజూరు చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు



రామగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) : గ్రామపంచాయతీ పరిధిలోని ఓల్డ్ లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ఆర్అండ్ఆర్ సైట్ అభివృద్ధి కోసం రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డీఎంఎఫ్టీ (ఐవీఖీ) నిధుల నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మొదటి విడతగా ఈ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు.



**మౌలిక వసతులకు నిధుల కేటాయింపు :**

మంజూరైన నిధుల్లో భాగంగా లక్ష్మీ నగర్‌లో సీసీ--సిమెంట్ రహదారుల నిర్మాణానికి రూ.1 కోటి కేటాయించారు. కాలనీలో త్రాగునీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు రూ.25 లక్షలు, విద్యుత్ సరఫరాను బలోపేతం చేయడానికి మరో రూ.25 లక్షలు కేటాయించారు. ఈ పనులు పూర్తయితే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, తాగునీరు, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశముందని సర్పంచ్ తెలిపారు.

2లో

# 27న శ్రీరామనవమి మహా శోభాయాత్ర

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 09:** శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 27న పట్టణంలో మహా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు ఉయ్యంకార్ సాయికుమార్ తెలిపారు. శోభాయాత్ర పోస్టర్లను సోమవారం పట్టణ ప్రముఖులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి శోభాయాత్రకు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈసారి భారీగా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. సుమారు పదివేల మంది హిందువులతో కాషాయసంద్రాన్ని తలపించేలా మహా శోభాయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శ్రీలింగేశ్వర ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణమహారాజ్, హిందూ శివంగి, సినీనటి కరాటే కళ్యాణి కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కంచరబావి హనుమాన్ దేవాలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన హిందువులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బాలకిషన్ జకోటియ, బండారి సురేష్, మంచాల వరప్రసాద్, పోలు శ్రీనివాస్, మంద భాస్కర్ యాదవ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, సొన్నాయిటంకం సురేష్, బీజేపీ నాయకులు పల్లె సదానందం, పోల్సాని



సంపత్, పంపాటి సురేష్, దేవీ శంకర్, హిందూవాహిని పట్టణ అధ్యక్షుడు పూసల శ్యాంసుందర్, పసులేటి వెంకటసాయి, కల్లెపల్లి క్రాంతి, గుడికందుల పవన్, ఉప్పల రోహిత్, శేఖర్, పడాల మంజునాథ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రవన్న పదవ వర్ధంతి సభకు హాజరుకావాలి




**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 09:** కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టీయూసీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ పిలుపునిచ్చారు.

సోమవారం గోదావరిఖనిలో రవన్న పదవ వర్ధంతి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న పదవ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా పోరాటాల నేపథ్యంలో ఎదిగిన రవన్న ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రజాపంథా రాజకీయాలను విశ్వసించి అతివాద, మితవాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలతో సన్నిహితంగా పనిచేశారని పేర్కొన్నారు. పార్టీకి సుమారు 26 ఏళ్లపాటు రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా సేవలందించిన రవన్న ప్రజా ఉద్యమాల బలోపేతానికి విశేష కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయాలు, సోషలిస్టు సమాజం లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజాస్వామిక పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, ఆడెపు శంకర్, మార్త రాములు, గుమ్మడి వెంకన్న, తీగుట్ల రాములు, మాటేటి పోషం, ఇనుగాల రాజేశ్వర్, కలువల రాయమల్లు, కృష్ణస్వామి, నాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 09:** జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంతంగా కొనసాగాయి. ఈ మేరకు జిల్లా పరీక్షా కమిటీ విడుదల చేసిన రోజువారీ నివేదికలో వివరాలు వెల్లడయ్యాయి.

సోమవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్--1, ఎకనామిక్స్ పేపర్--1 పరీక్షలు నిర్వహించారు. జిల్లాలో మొత్తం 5,537 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించగా, వారిలో 5,354 మంది హాజరయ్యారు. 183 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ విభాగంలో 4,362 మంది, వృత్తి విద్యా విభాగంలో 992 మంది పరీక్షలు రాశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోలేదని, ప్రశ్నపత్రాల కొరత లేదా అక్రమాల ఘటనలు నమోదు కాలేదని జిల్లా పరీక్షా కమిటీ పేర్కొంది. ఇదిలా ఉండగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి పరిశీలకుడిగా హేమచందర్ జిల్లాకు వచ్చి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పెద్దపల్లి పట్టణంలోని మూడు కేంద్రాలతో పాటు జూలపల్లి, ధర్మారం ప్రాంతాల్లోని పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 09:**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.



సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భోజన్న పేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో నిర్మాణ పనులను కొందరు అనుమతి లేదంటూ అడ్డుకుంటున్నారని, ఇంటర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**చొప్పదండి, మార్చి 9(ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలలో గేదెలు, పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వనున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుండి ఏప్రిల్ 9 వరకు నిర్ణయించిన తేదీల వారిగా టీకాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్లాంకెట్లు ,వీధి గొడుగుల పంపిణీ




**చొప్పదండి, మార్చి 9 (ప్రజా జ్యోతి):** చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో దినసరి వేతనాలపై పనిచేస్తున్న వారికి, పట్టణంలో వీధి వ్యాపారులకు వరంగల్ ఓరుగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్లాంకెట్ లు, వీధి గొడుగులు సోమవారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు తన తల్లి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. నవోదయ ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి, ఫిజిక్స్ టీచర్ మహేందర్, హాస్టల్ సూపరిండెంట్ కిషోర్, అవంతి టీచింగ్ ఫ్యాకల్టీ తుఫాన్, కంప్యూటర్ ఫ్యాకల్టీ అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో సిద్ధం వేణు కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు

**ముస్తాబాద్, మార్చి 9 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సిద్ధం వేణు జన్మదిన సందర్భంగా సోమవారం రోజున కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు కొమ్ము బాలన్న , బీఆర్ఎస్ యువ నాయకులు వంగూరి దిలీప్ పాల్గొని సిద్ధం వేణు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## హోటల్ ప్రారంభించిన శ్రీదేవికి శుభాకాంక్షలు

**ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి), మార్చి 9 :** నూతనంగా హోటల్ ప్రారంభించిన స్నేహితురాలు శ్రీదేవికి శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను కలిసి అభినందిస్తూ జ్ఞాపికను అందజేశారు. హోటల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ వ్యాపారంలో విజయాలు సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కొత్తగా ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని, సమాజానికి మంచి సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని శ్రీదేవికి అభినందనలు తెలిపారు.



## జెడ్పీహెచ్ఎస్ బదనకల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**ముస్తాబాద్, మార్చు 9 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ బదనకల్ పాఠశాలలో సోమవారం రోజు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు సన్మానం చేస్తూ ఈ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , ఉపసర్పంచ్ ఎనగందుల సుమన్ , వార్డు సభ్యులు యాదగిరి గౌడ్, చింతల శరత్ గౌడ్, గడ్డం సౌమ్య, సురేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ సార్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ,మార్చ్,9:ప్రజాజ్యోతి.** వేములవాడ,అర్బన్,మండలంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆది.శ్రీనివాస్,పర్యటించారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం మారుపాక చీర్లవంచ గుర్రవానిపల్లి, కోడుముంజ గ్రామాల్లో 50 లక్షలతో ఐదు మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి విప్ శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమం లో, ఎమ్మెల్యే వెంట, మార్కెట్ కమిటీ చైర్మన్, రొండి. రాజు, చీర్ల వంచ సర్పంచ్, కొలుగురి. కిరణ్మయి, కొలుగురి. మధు,కాంగ్రెస్సీనియర్ నాయకులు, గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు

## రామలక్ష్మణ పల్లెలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం



**ముస్తాబాద్, మార్చు 9 ( ప్రజా జ్యోతి ):** రామలక్ష్మణ పల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని గ్రామ సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆవునూర్ సర్పంచ్ నక్కదాసరి రవీందర్, ఉప సర్పంచ్ నక్కల రాజు, ఎం.పి.టి.సి ఆవునూర్ సొల్ల లలిత (క్రాంతి), రామలక్ష్మణ పల్లె ఉప సర్పంచ్ పాక రామస్వామి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా వార్డు సభ్యులు గూడ రవీందర్ రెడ్డి, బోయిన స్రవంతి, పాక అనిల్, గూడ రమణ, పాక బాబు, దూస రత్నకుమారి, దమ్మ రవీందర్ రెడ్డి, రేషన్ డీలర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మరియు లబ్ధిదారులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లవ్వ మాట్లాడుతూ, ఇంతకాలం రామలక్ష్మణ పల్లె ప్రజలు రేషన్ సరుకుల కోసం ఆవునూర్ గ్రామానికి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు గ్రామంలోనే రేషన్ దుకాణం ఏర్పాటు కావడంతో ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని చెప్పారు. ప్రజలు మరియు లబ్ధిదారులు ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ రేషన్ దుకాణం ఏర్పాటుకు సహకరించిన అధికారులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సర్పంచ్ ఎల్లవ్వ ధన్యవాదాలు తెలిపారు.

## గోలివాడలో ఉపాధిహామీ కూలీలతో మనాలి ఠాకూర్ భేటీ



**రామగుండం ,(ప్రజా జ్యోతి), మార్చి 9:** రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సోమవారం అంతర్గాం మండలం గోలివాడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.

పని ప్రదేశంలో కూలీలతో ఆత్మీయంగా మాట్లాడిన ఆమె, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పనిస్థలంలో ఉన్న సౌకర్యాలు, పని వేళలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా అనే విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి అర్హ కుటుంబం వినియోగించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉపాధిహామీ పథకం గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు. కూలీలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో మరో అడుగు..



**వేములవాడ,మార్చ్,9:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి శుభారంభంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లాస్య ప్రణీత్ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది .

గ్రామ మహిళల ఐక్యతను పెంపొందించడమే కాకుండా వారి సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా మహిళా సంఘ భవనం నిర్మించాలని నిర్ణయించామని సర్పంచ్ లాస్య ప్రణీత్ తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామంలో మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్, కటకం.మల్లేశం,మాజీ ఉప సర్పంచ్,అరిగేలా.వెంకటేష్,ఎంపీడీవో,శ్రీనివాస్,పంచాయతీరాజ్,ఏ.ఈ.అంజయ్య.గ్రామ పంచాయతీపాలకవర్గ,సభ్యులు.మహిళసంఘాల,సి.ఏలు.మహిళలు,సంఘల,సభ్యులు,గ్రామస్తులు,పాలుగోన్నారు.

## గూడ్స్ వ్యాన్‌లో అక్రమ ఇసుక రవాణా




**కరీంనగర్ క్రైం,మార్చి 09,ప్రజాజ్యోతి:** కొత్త తరహాలో గూడ్స్ వ్యాన్‌లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాన్ని కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం వాహనాల తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్‌ను తనిఖీ చేయగా వేములవాడకు చెందిన ఎర్రిల్లె సురేష్ తన యజమాని చొప్పరి శివప్రసాద్ ఆదేశనుసారం మానేరు వాగు నుంచి ఇసుకను దొంగిలించి జల్లెడ పట్టి సంచుల్లో నింపి గూడ్స్ వాన్‌లో తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలాగే బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద తనిఖీల్లో ట్రాక్టర్లలో మానేరు వాగు నుంచి ఇసుకను దొంగిలించి తరలిస్తున్న భేతి సునీల్ రెడ్డి (గొల్లపల్లి), దుమ్మటి మల్లేశం, బండారి అరవింద్ (బొమ్మకల్)లను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య




**చొప్పదండి, మార్చి 9 (ప్రజాజ్యోతి):** చొప్పదండి జడ్పీహెచ్ఎస్ ( బాలురు) లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే గుణాత్మక బోధన లభిస్తుందన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పాఠశాల స్థాయిలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరతారన్నారు. మండల విద్యాధికారి పి.మోహన్ మాట్లాడుతూ వివిధ రంగాలలో రాణించిన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని, తద్వారా ఇన్స్పిరేషన్ పొంది వారి బాటలో నడుస్తూ విజయ తీరానికి చేరవచ్చన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, సమయపాలనతో పాటు క్రమం తప్పకుండా శ్రమిస్తే నిర్ధారించుకున్న లక్ష్యాన్ని చేరుతారన్నారు. కార్యక్రమంలో 11 వ వార్డు కౌన్సిలర్ మంగ, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో స్మశాన వాటికలో సీసీ రోడ్డుకు భూమి పూజ

**. ఎల్లారెడ్డిపేట మార్చ్ 9( ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ఉపాధి హామీ నిధులతో స్మశాన వాటికలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు 25 లక్షలు మంజూరు చేశారు. సోమవారం రోజు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ కొండ రమేష్ ఉపసర్పంచి మన్నెమ్మ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు మరి శ్రీనివాస్ రెడ్డి, గోగూరి శ్రీనివాసరెడ్డి ,గుడ్ల శ్రీనివాస్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# గర్భిణీల బాలింతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్**

కొనరావుపేట,మార్చి. 09(ప్రజాజ్యోతి) గర్భిణీల, బాలింతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని సర్పంచి భూక్య తిరుపతి నాయక్, అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ, సహాయక నూతన కమిటీని 11 సభ్యులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూక్య తిరుపతి నాయక్ అధ్యక్షత వహించి, కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఎంతో దోహదపడుతుందన్నారు. కేంద్రంలో పౌష్టికాహార పంపిణీ, గర్భిణుల, చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, అంగన్వాడీలో అమలు చేస్తున్న పథకాలపై నిరంతరం పర్యవేక్షణ అవసరమన్నారు. ఈ కమిటీ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ, గోవిందరావుపేట తండ గ్రామంలోని ప్రతి బిడ్డకు, ప్రతి గర్భిణికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు. కేంద్రాల నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి ఈ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి



నవీన్ , సూపర్వైజర్ గంగ లక్ష్మి .అంగన్వాడీ ఉపాధ్యాయురాలు చీటీ వెంకటరమణాదేవి , గ్రామ ఉప సర్పంచ్ లౌడియా శ్రీనివాస్ . వార్డు సభ్యులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం

**హెల్త్ సెంటర్, వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ**

**తిమ్మాపూర్ మార్చి 9 ( ప్రజాజ్యోతి )**

ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఉర్కోబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణం పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తుది విడుతల్లో మరిన్ని ఇళు మంజూరు చేస్తామన్నారు.



ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు, పశువైద్యాధికారి డాక్టర్ టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు పోలు రాము,రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజుల స్వప్న, దేవేందర్, తమ్మనవేణి నర్సయ్య, మాతంగి అంజయ్య, జక్కని నవ్య,సతీష్.మల్లమ్మ,వీవోఏలు నగునూరి మంజుల, ఓరుగంటి శారదరెడ్డి, ఎండీ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ కేబుల్ రిపోర్టర్ ను పరామర్శించిన -మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం



**గంభీరావుపేట మార్చు 9 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఎస్ఎస్ కేబుల్ రిపోర్టర్ అబ్దుల్ రహీం గత కొన్ని రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేయించుకోగా ఇట్టి విషయం తెలుసుకొని సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అబ్దుల్ రహీం ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట వేశాల వెంకటి, అక్కపల్లి బాలయ్య, లక్ష్మీనారాయణ గౌడ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాట్నపల్లి జెడ్పిహెచ్ఎస్ లో పెన్నుల పంపిణీ



**చొప్పదండి, మార్చి 9 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో కాట్నపెల్లి జడ్పీహెచ్ఎస్ లో సోమవారం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. సోల్జర్ కి గన్ను స్టూడెంట్ కి పెన్ను అనే నినాదంతో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఈ కార్యక్రమం చేపట్టింది. చిలుకూరు బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరావు మహారాజ్ ఆశయం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని సేవా సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి . వార్డు సభ్యుల పాత్ర కీలకం.

**ఎంపీడీవో. కలికోట రామ్మోహన చారి.**

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 9 (ప్రజా జ్యోతి)**

గ్రామాల అభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలోవార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని.సోమవారం రోజున. నిర్వహించారు. ట్రైనర్లు సందీప్ .వెంకటేశులు. వార్డు సభ్యుల .విధులు బాధ్యతల. గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీధర్ .సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి .టైపిస్టు లక్ష్మణ్ .వార్డు సభ్యులు. మండల పరిషత్. సిబ్బంది. తదితరులు. పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సాధారణ సమావేశం

**వేములవాడ,మార్చ్,9:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో... మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎజెండాలో పొందుపరిచిన 16 అంశాలతో పాటు, మరో 6 టేబుల్ ఎజెండా అంశాలపై పాలకవర్గ సభ్యులు సుదీర్ఘంగా చర్చించి, మొత్తం 22 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో పుల్కం రాజు మాట్లాడుతూ.... పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలకవర్గ సభ్యులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిల్ సభ్యులు తమ తమ వార్డుల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ కె. సంపత్ కుమార్, టీపీఎస్ జి. అభినవ్, ఏఈ అనన్య, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్. సుకుమార్, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుక రిచ్ రీ ఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరిన రేణిగుంట సర్పంచ్



**తిమ్మాపూర్ మార్చి 9( ప్రజా జ్యోతి )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామ సర్పంచ్ ఎలుక ఆంజనేయులు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను మోయాతుమ్మెద వాగు ఇసుక రీచ్ రీ ఓపెన్ చేయాలని కోరారు. గతంలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుక ను బుకింగ్ చేసుకునేవారు. నీరు బాగా రావడం ద్వారా అంతరాయం ఏర్పడిందని. ఇప్పుడు మోయ తుమ్మెద వాగులో వాటర్ లేనందున తిరిగి ఆ అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి అధికారులకు తెలియజేసి త్వరలోనే ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి బలమైన పునాది -- వారి భవిష్యత్తుకు తోడ్పడటం మనందరి బాధ్యత

**వేములవాడ,మార్చ్,9:ప్రజాజ్యోతి.**
వేములవాడనియోజకవర్గం,చందుర్తి,మండలకేంద్రంలో,సోమవారం,రోజున,నర్సింగాపూర్,మర్రిగడ్డ,సనుగుల,లింగంపేట,గ్రామాలకుచెందిన,జెడ్పి. హెచ్.ఎస్,పాఠశాలల్లో10వతరగతిచదువుతున్నవిద్యార్థిని--విద్యార్థులకుపరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, ఆరు రకాలపరీక్షాసామగ్రిని,వేములవాడనియోజకవర్గయూత్,కాంగ్రెస్అధ్యక్షుడు,న్యాత. నవీన్, పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన దశ అని పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి భయం లేదా ఆందోళనకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కష్టపడి చదువుకుంటే తప్పకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, చదువు ద్వారా మన భవిష్యత్తు నిర్మాణం అవుతుందని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.
అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం ద్వారా వారికి కొంత సహాయంగా ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు.
విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గురువుల ఆశయాలను నెరవేర్చేలా మంచి ఫలితాలు సాధించి తమ గ్రామాలకు, తమ కుటుంబాలకు గౌరవం తీసుకురావాలని న్యాత నవీన్ ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రెడ్డి, మర్రిగడ్డ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ మధు గౌడ్, సనుగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, ఉప సర్పంచ్ స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు, గస్కంటి అశోక్, పశువుల సమర్పన్, ఏబి, మేదర్ జాన్ స్థానిక నాలుగు గ్రామాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## మొదటి విడతగా లక్ష్మీ నగర్ అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు

- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ
- డీఎంఎఫ్టీ నుండి నిధులను మంజూరు చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు





**రామగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) :**
గ్రామపంచాయతీ పరిధిలోని ఓల్డ్ లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ఆర్‌డఆర్ సైట్ అభివృద్ధి కోసం రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డీఎంఎఫ్టీ (ఐవీఖీ) నిధుల నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మొదటి విడతగా ఈ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు.
మౌలిక వసతులకు నిధుల కేటాయింపు :
మంజూరైన నిధుల్లో భాగంగా లక్ష్మీ నగర్‌లో సీసీ--సిమెంట్ రహదారుల నిర్మాణానికి రూ.1 కోటి కేటాయించారు. కాలనీలో త్రాగునీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు రూ.25 లక్షలు, విద్యుత్ సరఫరాను బలోపేతం చేయడానికి మరో రూ.25 లక్షలు కేటాయించారు. ఈ పనులు పూర్తయితే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారులు, తాగునీరు, విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశముందని సర్పంచ్ తెలిపారు.
ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన సమస్యలు :
సింగరేణి యాజమాన్యం ప్రతిపాదించిన మెగా ఓపెన్ కాస్ట్ గనుల అనుమతుల నేపథ్యంలో గత డిసెంబర్ 19న సెంటినరీ కాలనీ జేఎన్టీయూ కళాశాల ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లక్ష్మీ నగర్ (లద్నాపూర్ ఆర్‌డఆర్ సైట్) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పునరావాస కాలనీలో మౌలిక వసతుల కొరతపై సమగ్రంగా వివరించడంతో అధికారుల దృష్టి ఈ ప్రాంతంపై పడింది.
కలెక్టర్ పర్యటనతో నిధుల మంజూరు :
ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జనవరి 6న లక్ష్మీ నగర్ ప్లాట్లను సందర్శించగా స్థానికంగా నివసించే ప్రజలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దీంతో కాలనీలో రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులను మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని గుర్తించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీఎంఎఫ్టీ నిధుల నుంచి రూ.1.50 కోట్లను మొదటి విడతగా మంజూరు చేశారు.
విడతలవారీగా సౌకర్యాల కల్పన :
ఇది మొదటి విడతలో విడుదలైన నిధులేనని, కాలనీలో అన్ని మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు తదుపరి దశల్లో మరిన్ని నిధులు కూడా మంజూరయ్యే అవకాశం ఉందని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు.
మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు :
నిధులు మంజూరు చేయడంలో సహకరించిన మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో పాటు లద్నాపూర్ సర్పంచ్ వనం రాంచంద్ర రావు, ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బా ప్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## పెళ్లిరోజున అవయవదాన ప్రతిజ్ఞ

**ఆదర్శంగా నిలిచిన యువ దంపతులు**

**ఎన్టిపిసి ,(ప్రజాజ్యోతి) మార్చి 9:** వివాహ వార్షికోత్సవాన్ని సమాజహిత కార్యక్రమంతో జరుపుకుని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సమీపంలోని ఖాజిపల్లి--ప్రగతినగర్‌కు చెందిన యువ దంపతులు కావలి ప్రియాంక--నరేష్ ఆదర్శంగా నిలిచారు. సోమవారం తమ పెళ్లిరోజు సందర్భంగా మరణానంతరం నేత్రదానం, అవయవదానం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఫోటో స్టూడియో నిర్వహిస్తున్న ఈ దంపతులు అవయవదానం కోసం అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. ఆ పత్రాలను లయన్స్ క్లబ్ 320జి రీజన్--××, జోన్--×× ఐ విజన్ కోఆర్డినేటర్ లయన్ కోదాటి ప్రవీణ్, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి సెక్రటరీ లయన్ దొండపాటి మహేందర్ రెడ్డి స్వీకరించి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసుకు అందజేశారు.ప్రేమ వివాహం చేసుకుని ఆదర్శవంతంగా జీవిస్తున్న ఈ దంపతులు తమ వివాహ వార్షికోత్సవం రోజున సమాజానికి మేలు చేసే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్ కోదాటి ప్రవీణ్, లయన్ దొండపాటి మహేందర్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో 320జి రీజన్--××, జోన్--×× జోన్ చైర్‌పర్సన్ లయన్ నార్ల ప్రసాద్, ఫౌండేషన్ బాధ్యులు టి. శ్రవణ్ కుమార్, లింగమూర్తి, చంద్రమౌళి, వాసు తదితరులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పోయిన బ్రాస్లెట్ భక్తునికి తిరిగి అప్పగింత

**వేములవాడ, మార్చ్, 9:ప్రజాజ్యోతి.**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుడు పోగొట్టుకున్న విలువైన బ్రాస్లెట్‌ను ఆలయ సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు.
వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన రేసు సతీష్ స్వామివారి దర్శనానికి ఆలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు చెందిన సుమారు నాలుగు తులాల బంగారు బ్రాస్లెట్ (అంచనా విలువ రూ.8 లక్షల వరకు) ఆలయంలో ఎక్కడో పడిపోయింది.
ఆలయంలో ఔట్‌సోర్సింగ్ స్లీపర్‌గా విధులు నిర్వహిస్తున్న దప్పు. నాగమణికి ఆ బ్రాస్లెట్ దొరికింది. ఆమె వెంటనే ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ , పోలీసు సిబ్బందికి అందజేశారు. అనంతరం బ్రాస్లెట్ పోగొట్టుకున్న భక్తులు ఆలయానికి వచ్చిన తరువాత ఎంక్వాయిరీ నిర్వహించి, ధృవీకరించిన అనంతరం వారికి తిరిగి అప్పగించారు.
నిజాయితీగా వ్యవహరించి బ్రాస్లెట్‌ను అప్పగించిన దప్పు నాగమణిని ఆలయ అధికారులు అభినందించారు. ఆలయ ఈ.వో శ్రీమతి.ఎల్. రమాదేవి, ఆదేశాల మేరకు ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ,ఆమెకు స్వామివారి, అమ్మవార్ల వస్త్రం మరియు లడ్డూ ప్రసాదం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా టీ20 వరల్డ్ కప్ విజయోత్సవాలు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 9 (ప్రజాజ్యోతి )**
టీమ్ ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలవడం చారిత్రాత్మక ఘట్టమని, క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో టీమిండియా టీ20 వరల్డ్ కప్ విజయం సందర్భంగా సోమవారం విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. నరేందర్ రెడ్డి మాట్లాడారు. టీమ్ ఇండియా సమిష్టి కృషితో వరల్డ్ కప్‌ను సాధించిందని ఆయన తెలిపారు. న్యూజిలాండ్‌పై జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 96 పరుగుల తేడాతో విజయం సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. టీమ్ ఇండియా విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులు సంబరాలు జరుపుకుని కేరింతలతో భారత జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఛాంపియన్‌షిప్‌లను గెలిచి దేశానికి గౌరవం తీసుకురావాలని విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజవర్గం అంతర్గం మండలం మద్దిరాల గ్రామంలో 99 రోజులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు



**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 9**
రామగుండం అంతర్గం మండలం మద్దిరాల గ్రామంలో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మధిరాల సర్పంచ్ జిమ్మిడి లోకేష్ . సాయి స్రవంతి సుధాకర్. జూపాక మమత శ్రీనివాస్ తుమ్ రావేందర్ అంతర్గం మండల ఎంఆర్ఓ సంబంధిత అధికారులు గ్రామ సర్పంచులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఏటిసి ఐటిఐ షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 9**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం ఏ టి సి గవర్నమెంట్ ఐటీఐలో నిర్వహించిన షార్ట్ టర్మ్ కోర్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు వారితో పాటు గౌరవ మేయర్ మహంకాళి స్వామి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.
యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ఇలాంటి షార్ట్ టర్మ్ కోర్సులు విద్యార్థులకు ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.
అలాగే విద్య ద్వారా మాత్రమే యువత తమ లక్ష్యాలను సాధించగలరని, సమాజ అభివృద్ధికి కూడా వారు తోడ్పడగలరని



ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 30 డివిజన్ కార్పొరేటర్లు ఇసంపెల్లి అంజుల్ .కన్నూరి సతీష్ కుమార్. గూడూరు లవన్ కుమార్ . కార్పొరేటర్ విజయ్ ఈదునూరి హరిప్రసాద్. బందరాపు బుగ్గ రాములు. వివిధ విభాగాల అధ్యక్షులు ఐటీఐ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో... కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**వేములవాడ, మార్చ్, 9:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణంలోని నంది కమాన్ బ్రాంచ్, కృష్ణవేణి టాలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో సోమవారం రోజున,విద్యార్థుల కోసం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో.... ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అగ్నిమాపక విభాగంలోని వివిధ విభాగాలు, యంత్రాల పనితీరు, అత్యవసర సమయాల్లో అనుసరించాల్సిన రక్షణ చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అగ్నిమాపక దళం కేవలం మంటలను ఆర్పడానికే పరిమితం కాదని, రోడ్డు ప్రమాదాలు, వరదలు, నీటి ప్రమాదాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ప్రజలను ఏ విధంగా రక్షిస్తారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో లేదా పాఠశాలల్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే, అందుబాటులో ఉన్న పరికరాలతో ప్రాథమికంగా మంటలను ఎలా అదుపు చేయాలి, ప్రాణనష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. గతంలో అగ్నిమాపక కేంద్రం అంటే కేవలం మంటలకే అనుకున్న విద్యార్థులు, నేటి వివరణ తర్వాత ఆ దళం సమాజానికి చేసే వివిధ సేవల గురించి తెలుసుకుని,ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విజ్ఞానదాయక కార్యక్రమం పట్ల పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ , ప్రిన్సిపల్, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థులకు ప్రాణరక్షణ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించిన అగ్నిమాపక సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సివిల్స్ ర్యాంకర్ సృజన తల్లిదండ్రులకు సింగరేణి జీఎంల సన్మానం

**రామగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) :**



ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంక్ సాధించిన గూడెల్లి సృజన తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం, రాణిని రామగుండం--3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సన్మానించారు. సోమవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగి కుమార్తె సివిల్స్‌లో ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సృజన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. నేటి యువత సృజన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలని సూచించారు. అనంతరం కార్పొరేట్ జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐఆర్ అండ్ పీఎం) కవిత నాయుడు ఫోన్ ద్వారా సృజన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, విభాగాధిపతులు బి.టి. మురళీకృష్ణ, బి.వి. సత్యనారాయణ, సుదర్శనం, సి.జె. సురేఖ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండపం లో యజ్ఞం,పూజా కార్యక్రమం

**వేములవాడ, మార్చ్,9:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు యజ్ఞం, పూజ కార్యక్రమాలునిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు యజ్ఞంలో పాల్గొని వేద పండితుల చేత పూజా కార్యక్రమం నిర్వహించారు మున్నూరు కాపు కళ్యాణ మండపంలో అన్ని శుభకార్యాలు మంచిగా జరగాలని అందరికీ శుభం చేకూరాలని ఈ పూజాకార్యక్రమంనిర్వహించామని మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం కార్య వర్గ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## సివిల్స్ ర్యాంకర్ సృజన తల్లిదండ్రులకు సింగరేణి జీఎంల సన్మానం



**రామగిరి, మార్చి 09 (ప్రజాజ్యోతి) :**
ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంక్ సాధించిన గూడెల్లి సృజన తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం, రాణిని రామగుండం--3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సన్మానించారు. సోమవారం జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగి కుమార్తె సివిల్స్‌లో ర్యాంక్ సాధించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సృజన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. నేటి యువత సృజన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలని సూచించారు. అనంతరం కార్పొరేట్ జనరల్ మేనేజర్ (పర్సనల్, ఐఆర్ అండ్ పీఎం) కవిత నాయుడు ఫోన్ ద్వారా సృజన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్యనారాయణ, విభాగాధిపతులు బి.టి. మురళీకృష్ణ, బి.వి. సత్యనారాయణ, సుదర్శనం, సి.జె. సురేఖ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నాలలో ఇఫ్తార్ విందు



**పెద్దపల్లి ప్రతినిధి ప్రజా జ్యోతి, మార్చి 9 (ప్రజాజ్యోతి):** రంజాన్ పర్వదినం సందర్భంగా మంథని మండలం కన్నాల గ్రామంలోని మసీదులో సోమవారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. యువ నాయకుడు దేవి రోహిత్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఆత్మీయంగా కలుసుకున్నారు.రంజాన్ ఉపవాస దీక్ష 19వ రోజు సందర్భంగా ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థిస్తూ ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా హిందూ--ముస్లిం ఐక్యతకు ప్రతీకగా గ్రామస్తులు పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక--రాజకీయ విశ్లేషకులు డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కన్నాల గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న సామరస్య వాతావరణం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పూర్వీకుల నుంచి వచ్చిన సోదరభావాన్ని భవిష్యత్తు తరాలు కూడా కొనసాగించాలని కోరారు. గ్రామ యువత మంచి విద్యాభ్యాసంతో ఉన్నత ఉద్యోగాలు సాధించి తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్షర జ్యోతి... సామాజిక విప్లవ స్ఫూర్తి 'సావిత్రిబాయి పూలే'




**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 10:** భారతదేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మాత్రమే కాకుండా సమాజంలో మార్పుకు మార్గదర్శిగా నిలిచిన ఆమె సేవలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి. మహిళలకు చదువు అవసరం లేదని భావించిన కాలంలో అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన గొప్ప సంస్కర్తగా ఆమె గుర్తింపు పొందారు.సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చేసిన సేవలను స్మరించారు. మహిళలు ఇంటి బయటకు రావడమే నేరంగా భావించిన రోజుల్లో ఆమె విద్యా ఉద్యమాన్ని ప్రారంభించడం ఒక గొప్ప సామాజిక విప్లవమని పేర్కొన్నారు. భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చదువుకున్న సావిత్రిబాయి సమాజంలో ఉన్న కుల, లింగ వివక్షలను ధైర్యంగా ఎదుర్కొన్నారు. పాఠశాలకు వెళ్లున్నప్పుడు ఆమెపై పేడ చల్లినా, రాళ్లు విసిరినా వెనుకడుగు వేయకుండా తన ధ్యేయాన్ని కొనసాగించడం ఆమె పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే సేవలు కేవలం విద్యా రంగానికే పరిమితం కాలేదు. అణగారిన వర్గాల హక్కుల కోసం భర్తతో కలిసి "సత్యశోధక
సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే చూపిన సమానత్వ దారిని ఆధారంగా తీసుకుని బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని విశ్లేషకులు చెబుతున్నారు. సమాజంలో సమాన హక్కులు, విద్యా అవకాశాలు అందరికీ చేరాలని వారు కలలు కనగా, అదే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం సమాజ బాధ్యతగా మారింది.నేటి తరానికి అందుతున్న విద్యా ఫలాలు సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల త్యాగ ఫలితమే. ఆమె వర్ధంతి సందర్భంగా నిజమైన నివాళి అంటే ఆమె చూపిన మార్గంలో నడవడం, కులవివక్షలేని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయడమే. మహిళా విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన ఆమె స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శిగా నిలుస్తూనే ఉంటుంది

## లింగాపూర్ లో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నిమ్మరాజుల మాధవి సాగర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 9**
రామగుండం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథులుగా 29, డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి. హాజరై కేక్ కట్ చేసి గ్రామంలోని పెద్దలు పులి గట్టమ్మ శాలువాతోని సన్మానించి అనంతరం తను మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని అలాంటి స్త్రీని ప్రపంచమే గౌరవిస్తూ మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని మహిళలు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా రాణిస్తున్నారని మన 29వ డివిజన్లో కూడా మహిళలందరిని అన్ని రంగాలలో ప్రోత్సహిస్తానని రానున్న రోజుల్లో మహిళలకు కుటీర చిన్న పరిశ్రమలు. ఏర్పాటు చేసి మహిళ సాధికారతకు కృషి చేస్తానని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు, నిమ్మ రాజుల మాధవి సాగర్ .ఇరికిల్ల పద్మ రాజనర్సు, గూడూరు వెంకటమ్మ .కంకలక్ష్మి, బాలసాని మౌనిక, శ్రీలత, గుర్రం దీప, శ్రావణి. తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**ఎన్ టి పి సి, మార్చి 9 (ప్రజాజ్యోతి):** సైబర్ మోసాల పట్ల మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో వివిధ విద్యాసంస్థల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.
సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ అధికారులు ఈ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల, సింగరేణి మెడికల్ కళాశాలలో మహిళలు, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో డీఎస్పీ డి. వెంకట రంగారెడ్డి, ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ నాగపూరి శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్ కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆన్‌లైన్ గేమ్స్, ట్రేడింగ్ పెట్టుబడులు, లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, కొరియర్ మోసాలు, ఓటీపీ మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎలాంటి ఆన్‌లైన్ యాప్స్‌లోనూ పెట్టుబడులు పెట్టవద్దని హెచ్చరించారు.
మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లు లేదా ఇతర మార్గాల ద్వారా వచ్చే అపరిచిత వ్యక్తుల కాల్స్, సందేశాలను నమ్మి మోసపోకూడదని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ జె. కృష్ణమూర్తి తెలిపారు.

## అక్రమనకు గురవుతున్న. ఆర్టిసి. భూమిని కాపాడండి

### తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన. డిపో మేనేజర్. నాగభూషణ్

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 9 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల బస్టాండ్ కు చెందిన 367 సర్వేనంబర్ లో గల భూమిని కొందరు షెడ్లు నిర్మించి దురాక్రమనకు ప్రయత్నిస్తున్నారు 1980 సంవత్సరంలో ఆర్టిసి బస్టాండ్ కు కేటాయించిన భూమి అని ఈ భూమిని దురాక్రమణ కాకుండా. తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ జగదీశ్వరరావుకు వినతి పత్రాన్ని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణ్ తమ సిబ్బందితో కలిసి. సోమవారం రోజున. తహసిల్దార్ కార్యాలయంలో. తహసిల్దార్ జగదీశ్వర్ రావు కు. వినతి పత్రాన్ని అందజేశారు అక్రమనకు గురవుతున్న భూమిని పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ తహసిల్దార్ శంకర్ మాట్లాడుతూ నోటీసు అందించి. సర్వే జరిపించి. తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు .ఆయన పేర్కొన్నారు .మేనేజర్ వెంట సెక్యూరిటీ ఆఫీసర్ వాలి మహమ్మద్ .గ్యారేజ్ సిబ్బంది పీపీ స్వామి .సురేష్. తదితరులు ఉన్నారు.



## పోక్సో కేసులో నిందితుడికి 13 ఏళ్ల జైలు శిక్ష రూ.13 వేలు జరిమానా..



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 9 (ప్రజాజ్యోతి):** పోక్సో కేసులో నిందితుడికి పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నిందితుడికి రూ.13 వేల జరిమానా విధించడంతో పాటు బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.పోలీసుల వివరాల ప్రకారం మంథని ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని కిరణ్ ఏ నికిల్ (24) అనే వ్యక్తి గోదావరిఖనికి చెందిన బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ, పెళ్లి చేసుకోవాలని బెదిరించినట్లు ఫిర్యాదు నమోదైంది. నిందితుడి వేధింపులను తట్టుకోలేక బాధితురాలు మానసిక వేదనకు గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.
ఈ ఘటనపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించారు. అనంతరం పూర్తి స్థాయి దర్యాప్తు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.
కేసు విచారణను పరిశీలించిన పెద్దపల్లి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి కే. స్వప్న రాణి నిందితుడు నేరం చేసినట్లు నిర్ధారణ కావడంతో 13 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.13 వేల జరిమానా విధించారు. అలాగే బాధితురాలి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు.నిందితుడికి శిక్ష పడేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకేన రవీందర్ సాక్షులను సమర్థంగా రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏ. ఇంద్రసేన రెడ్డి, కోర్టు సిబ్బంది సహకరించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత




**కథలాపూర్, మార్చి 9(ప్రజాజ్యోతి):** అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఆదివారం రాత్రి మండల పరిధిలోని బొమ్మెన శివారు వాగు నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను రెవెన్యూ సిబ్బంది పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్మూర్ పట్టణానికి చెందిన టిప్పర్ యజమాని రజనీకాంత్, డ్రిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వం వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి: సర్పంచ్ బాస మహేష్

### జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు రేచపల్లి గ్రామ సర్పంచ్ వినతి



**బీర్ పూర్, మార్చి 09షప్రజా జ్యోతి):** సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం వెంటనే సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ బాస మహేష్ కోరారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఈ మేరకు ఆయన వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రేచపల్లి గ్రామంలో అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ మరియు గీత కార్మికులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక చేయూత అందక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో పెన్షన్ల కోసం వేచి చూస్తున్న వారి వివరాలు:వృద్ధాప్య పెన్షన్లు: 28వితంతు పెన్షన్లు: 25వికలాంగుల పెన్షన్లు: 06బీడీ కార్మికుల పెన్షన్లు: 90గీత కార్మికుల పెన్షన్లు: 04గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బాస మహేష్ విజ్ఞప్తి చేశారు.

## చిన్నారి పవన్ తేజ మృతి తీరని లోటు..

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దావ వసంత సురేష్



**బీర్ పూర్, మార్చి 09షప్రజా జ్యోతి):**
సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. బావిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన చిన్నోజి రమేశ్ -- జ్యోస్న దంపతుల కుమారుడు పవన్ తేజ (10) కుటుంబాన్ని జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈరోజు పరామర్శించారు. కుమారుడిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులను ఆమె ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఒక నిండు ప్రాణం ఇలా అర్ధాంతరంగా గాలిలో కలిసిపోవడం అత్యంత బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో
మండల అధ్యక్షుడు తేలు రాజు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, బీఆర్ఎస్ నాయకులు జగన్, మదన్, సుంకం రమేష్, బండెల రమేష్, కొమురయ్య, గిరీష్, వంశీ బాబు తదితరులు పాల్గొన్నారు

## పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**బీర్ పూర్, మార్చి 09షప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పీఎం శ్రీ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం నాడు అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్రస్థాయి ఉత్తమ హెచ్ఎం అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా హెచ్ఎం సుదర్శన్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా రాణిస్తూ అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మహిళల పట్ల గౌరవ భావాన్ని కలిగి ఉండాలని, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.
మహిళా సిబ్బందికి ఘన సన్మానం:
పాఠశాల అభివృద్ధిలో నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయురాలను, మధ్యాహ్న భోజన వంట సిబ్బందిని మరియు స్కావెంజర్లను ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. వారి సేవలను గుర్తిస్తూ అభినందించారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సముద్రాల శ్రీలత,



ఉపాధ్యాయురాళ్లు మ్యాన రమాదేవి, బోగ నాగరాణి, బాణావత్ స్వరూప, కందుకూరి లలిత, గంగిపల్లి మౌనిక పాల్గొన్నారు. అలాగే వంట సిబ్బంది సింగం లక్ష్మి, ఐలేని మల్లవ్వ, రాగుల జమున మరియు స్కావెంజర్ బండపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను, మృతుల కుటుంబాలను పరామర్శించిన డా. బోగ శ్రావణి



**బీర్ పూర్, మార్చి 09షప్రజా జ్యోతి):** సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి పర్యటించారు. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, కోనాపూర్ మరియు పోచంపేట్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యానికి గురైన వారిని, అలాగే వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను ఆమె వారి స్వగృహాల్లో కలిసి పరామర్శించారు.
ఈ సందర్భంగా బాధితుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన శ్రావణి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ పరామర్శ యాత్రలో డా. శ్రావణి వెంట బీజేపీ సారంగాపూర్ మండల అధ్యక్షులు రేంటం జగదీష్, నాయకులు కంచర్ల శివ, కంచర్ల నరేష్, బస నాగేంద్ర, పుట్ట అంజి, సుందర్ నాయక్, కంచర్ల సంతోష్, ప్రవీణ్ నాయక్, రాజేశ్వర్ రెడ్డి, రాజేష్, దండుగుల వంశీ, బద్దెల గంగరాజం, ఏరుకొండ వెంకటేష్, కంచర్ల వేణు, గంటే అంజి యాదవ్, బార్ల రమేష్, తోపారపు రాజేష్, జుంబర్తి విజయ్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్ పూర్ లో వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**బీర్ పూర్, మార్చి 09షప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం వార్డు సభ్యుల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక సంస్థల బలోపేతం మరియు వార్డు సభ్యుల విధులపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ కె. భీమేష్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, గ్రామాల పరిశుభ్రత మరియు మౌలిక సదుపాయాల కల్పనలో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ శిక్షణలో ఎంపివో పి. మధుసూదన్ పంచాయతీ



రాజ్ చట్టం, నిధుల వినియోగంపై వివరించారు. శిక్షకులు మల్లిఖార్జున్, సంతోష్ రావు, అక్బర్ మరియు శ్రీనివాస్ పాల్గొని వార్డు సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మొదటి బ్యాచ్‌కు చెందిన పలువురు వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## జువ్వాడి నర్సింగరావు గారి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన అడ్వకేట్ ఎర్ర రమేష్

**మల్లాపూర్ మండల్. మార్చి 9( ప్రజా జ్యోతి.** మాట్ల శ్రీనివాస్) ఈరోజు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియు అభివృద్ధి ప్రదాత జువ్వాడి నర్సింగరావు గారి ఆధ్వర్యంలో, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ జెడ్పిటిసి ఎలాలా జలపతి రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ గారు, అలాగే ఓబులాపూర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం రాజేందర్ గారు, చల్లా లింగన్న గారు, కోండ్లె రాజారెడ్డి గారు సమక్షంలో ఏర్ర రమేష్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో గౌరవప్రదంగా చేరడం జరిగింది.



ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామాభివృద్ధి మరియు పేదల హక్కుల కోసం మరింత బలంగా పనిచేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నాని. తెలపడం జరిగినది

# ఎంపీడీవోను సన్మానించిన కార్యదర్శులు

**మేడిపల్లి, మార్చ్ 9 (ప్రజా జ్యోతి )**
జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల ఎంపీడీఓ గా విధులు నిర్వహిస్తున్న అంజుమ శిక్షణ నిమిత్తం హైదరాబాద్ వెళ్లినందున వారి స్థానంలో నూతన ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన సిహెచ్. గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.
ఎంపీఓ నీరజ గారి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ , నూతన ఎంపీడీవోకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అభివృద్ధిలో మరియు గ్రామ పంచాయతీల బలోపేతంలో ఎంపీడీవో గారికి పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా కార్యదర్శులు పేర్కొన్నారు.
బాధ్యతలు స్వీకరించిన అనంతరం గంగాధర్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ



అందేలా చూడటమే తమ ప్రాధాన్యత అని, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీఓ నీరజ , మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గౌరవ డాక్టరేట్ పురస్కారం

**భీమారం, మార్చి 09 (ప్రజా జ్యోతి):**



మూడు దశాబ్దాలుగా సమాజానికి విశేష సేవలు అందించిన భీమారం మండల సూపర్‌వైజర్ బాలె భాగ్యలక్ష్మికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. 2026 సంవత్సరానికి గాను అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ అవార్డును ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధుల చేతుల మీదుగా భాగ్యలక్ష్మి అందుకున్నారు. భాగ్యలక్ష్మి గతంలో రాయికల్ మండలంలో అంగన్వాడీ టీచర్‌గా సేవలందిస్తూ చేసిన కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. అక్షర ఉజ్వల కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఉత్తమ వాలంటీర్‌గా అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌లో సామాజిక కార్యకర్తగా పనిచేసే సమయంలో మహిళల్లో పొగ నిర్మూలన, గోబర్ గ్యాస్ వినియోగం, చెట్ల పెంపకం వంటి అంశాలపై అవగాహన కల్పించి జిల్లా అధికారుల చేతుల మీదుగా బెస్ట్ ఫెసిలిటేటర్ అవార్డును అందుకున్నారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో అధిక ఆపరేషన్లు చేయించడంలో చురుకైన పాత్ర పోషించినందుకు అప్పటి కలెక్టర్ దేబబ్రత కంఠ చేతుల మీదుగా నాలుగు అవార్డులు అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను వివిధ రంగాల్లో చైతన్యవంతం చేసినందుకు జగిత్యాల సబ్ కలెక్టర్ శశిభూషణ్ చేతుల మీదుగా బెస్ట్ మోటివేషన్ మరియు ఉత్తమ గాయని అవార్డులు పొందారు. అదనంగా బెస్ట్ అంగన్వాడీ టీచర్‌గా గుర్తింపు పొందడమే కాకుండా ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడంలో కూడా కీలక పాత్ర పోషించారు.
తెలంగాణ సంబురాల్లో భాగంగా రూ. 10,116 నగదు ప్రోత్సాహకాన్ని కూడా అందుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజల్లో వివిధ రంగాల్లో చైతన్యం కల్పిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడానికి సహకరించిన రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్, మెట్టు దాస్‌కు భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. రాయికల్ మండలంతో పాటు ఉమ్మడి మేడిపల్లి మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, అధికారులు మరియు వివిధ సంఘాల నాయకులు ఆమెను అభినందించారు.

# క్రీడా ఆణిముత్యాల కోసం అన్వేషణ : 16న 'బీర్ పూర్'లో క్రీడా పాఠశాల ఎంపికల్

**బీర్ పూర్, మార్చి 09(ప్రజా జ్యోతి):**
భవిష్యత్తు క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశాలకు రంగం సిద్ధమైంది. బీర్ పూర్ మండల స్థాయి ఎంపికలను ఈ నెల 16వ తేదీ సోమవారం నాడు స్థానిక పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీర్ పూర్ లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.
అర్హత: ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే పాల్గొనాలి.
వయోపరిమితి: సెప్టెంబర్ 1, 2017 నుండి ఆగస్టు 31, 2018 మధ్య జన్మించిన వారై




ఉండాలి.
పరీక్షించే నైపుణ్యాలు:
విద్యార్థులకు 30 మీటర్ల స్ప్రింట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 800 మీటర్ల పరుగు వంటి శారీరక సామర్థ్య పరీక్షలతో పాటు ఎత్తు, బరువులను లెక్కిస్తారు.
ఎంపికలకు వచ్చే విద్యార్థులు తమ వెంట ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీ, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, బర్త్ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కుల ధృవీకరణ పత్రం మరియు 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలి.
మరిన్ని వివరాలకు వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్ (9866991606) లేదా మంజుల ధరణి (9573385169) లను సంప్రదించాల్సిందిగా ఎంఈఓ కోరారు. మండలంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరు కావాలి..

**మెట్ పల్లి, మార్చి 9(ప్రజా జ్యోతి):**
మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో కోటిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 13న ప్రారంభం కానున్న స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం బీజేపీ నాయకులు డాక్టర్ రఘును కలిసి ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం డాక్టర్ రఘు రూ. 10 వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చిట్యాల శ్రీధర్, కోశాధికారి దూలూరి ప్రభాకర్ రెడ్డి, దండవేని నర్సయ్య, వీడీసీ చైర్మన్ వంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు కళ్ళల్లో ఆనందం.. విద్యుత్ అధికారుల తక్షణ స్పందనతో జీవం!

**బీర్ పూర్, మార్చి 09(ప్రజా జ్యోతి):**
మొరాయించిన ట్రాన్స్‌ఫార్మర్.. ఎండిపోతున్న పంటలు.. అన్నదాతల ఆవేదన.. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారులు చూపిన చొరవ సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.
పూర్తి వివరాల్లోకి వెళ్తే బీర్ పూర్ మండలంలోని కోల్వాయి సబ్‌స్టేషన్ పరిధిలోని తుంగూర్ గుట్ట రాజేశ్వర స్వామి సైడ్ (ఎస్ ఎస్ 126) ట్రాన్స్‌ఫార్మర్ గత మూడు రోజులుగా సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. ఎండల తీవ్రతకు సాగునీరు అందక గంగసముద్రం శివారులోని పంటలు కళ్ళముందే ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
ఈ విపత్కర పరిస్థితిని గమనించిన వెంటనే విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, మరియు రాజశేఖర్ యుద్ధ ప్రాతిపదికన స్పందించారు. రైతుల మొర ఆలకించిన గంటల వ్యవధిలోనే ప్రత్యేక బృందంతో చేరుకుని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.
సకాలంలో స్పందించి తమ పంటలను కాపాడిన అధికారులకు రైతులు గంధ్ర భూమరెడ్డి, మ్యాడ గంగరెడ్డి, గంగరాజం, కటికె రెడ్డి సతీష్, యశోద శ్యామ్, సురేష్, చుంచు విజయ్, పాదం బూమన్న తదితరులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. "అధికారులు ఇలాగే స్పందిస్తే రైతులకు ఏ కష్టం రాదు" అంటూ వారు సంతోషం వ్యక్తం చేశారు.



# రాజీవ్ గాంధీ విగ్రహ అవమానంపై ఆగ్రహం

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు పాషా**

**మెట్‌పల్లి, మార్చి 9 (ప్రజా జ్యోతి):**
భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోదీన్ పాషా డిమాండ్ చేశారు.
సోమవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడగడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. దేశానికి సేవలందించిన మాజీ ప్రధాని విగ్రహాన్ని అవమానించడం క్షమించరాని చర్య అని పేర్కొన్నారు.
గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ధ్వంసం కావడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల దానిని మరమ్మతులు చేయించామని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని అన్నారు.
దేశానికి వన్నె తెచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రభుత్వంలో ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిందితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.